క్లుప్తంగా

పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ



అడ్డగూడూరు పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ

ఆత్మకూరు(ఎం)/అడ్డగూడూరు/గుండాల: ఆత్మకూర్(ఎం), అడ్డగూడూరు, గుండాల పోలీస్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ రవీందర్ బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్‌ల పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు. స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్‌ఐలు దొమ్మేటి నాగరాజు, ఎస్. నాగరాజు, యాకన్న, సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

భువనగిరి : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కలకొట రాజగోపాల్ అన్నారు. బుధవారం టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆద్వర్యంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పులిపాటి మురళీ, ప్రధాన కార్యదర్శిసోమ సత్తిరెడ్డి, నాయకులు గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా సమష్ఠిగా కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మెహర్ నగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోట సురేందర్, నాయకులు కె. శరత్, కె. శ్రీకాంత్, రంజిత్, నవీన్, చందు, సుమంత్, సంతోష్, చందు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పునూతుల వెంకటేశ్‌యాదవ్, బుర్రి రమేశ్‌రెడ్డి, సర్పంచ్ సిర్పంగి స్వాతివెంకటేశ్, బాలనర్సింహ, లింగస్వామి, ఉపసర్పంచ్ ఆకుల రాంచంద్రం, వార్డుసభ్యుడు ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

రామన్నపేట : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిర్యాల మల్లేశం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ హాలియాకు చెందిన బాదె పాక విగ్నేష్ యాదగిరిగుట్ట వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం రామన్నపేటకు చేరింది. పాదయాత్రకు ఆయన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, ఎండీ ఎజాజ్, బాలగోని శంకర్, మోటె మహేష్, కాలేరు వీరేష్, బైరబోయిన కాంత్రి, అక్కెనపల్లి ఈశ్వర్, బుడ్డ నర్సింహ, గుంటోజు సైదాచారి గోవర్ధన్, అనిల్, స్వామి పాల్గొన్నారు.

భువనగిరి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని కోరుతూ నల్లగొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన బద్దెపాక విగ్నేష్ యాదగిరి గుట్ట వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం వలిగొండ కు చేరింది. పాదయాత్రకు పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగేష్, సయ్యద్ బాబా,సాయి కుమార్, లింగ స్వామి, దుర్గా ప్రసాద్, నరేష్, శివ, మహేందర్, వెంకటేష్, రాములు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

రామన్నపేట : పంచాయతీ కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల వేముల సైదులు అన్నారు. బుధవారం బెస్ట్‌సేవా సొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య సౌజన్యంతో కక్కిరేణి గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్మికులకు కనీసవేతన చట్టాన్ని అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోకన్నెబోయిన యాదయ్య, ఈదులకంటి శివకుమార్, పిండి సైదులు, గోపాలు, భగవంతం, మైసయ్య, భిక్షం పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

రాజాపేట : మండల కేంద్రంలో పలువురు రైతులు సాగు చేస్తున్న పంటపొలాలను మండల వ్యవసాయ అధికారిణి మాధవి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిలో సస్యరక్షణ చర్యల తో తెగుళ్ల నివారించొచ్చన్నారు. వరిలో కాండం తొలుచు పురుగును గమనించినట్లు తెలిపారు. రైతులు ఎక్కువగా దంటు గుళికలు వాడుతున్నారని దీనివలన పురుగు చనిపోదన్నారు. రైతులంతా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే ఎరువులు కొనుగోలు చేయాలని తెలిపారు.

మహా సభలకు తరలిరావాలని ప్రచారం

మోత్కూరు : మహబూబ్‌నగర్‌లో అక్టోబర్ నెలలో నిర్వహించనున్న డీటీఎఫ్ 5వ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని పలు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సత్తయ్య, బోళ్ల హన్మంతు, జబిన్, మండల శాఖ అధ్యక్షుడు మెరుగు కుమార్ పాల్గొన్నారు.

చంద్రయాన్–3 విజయంపై సంబరాలు

భువనగిరి : చంద్రయాన్–3 విజయవంతం కావడం పట్ల బుధవారం పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాటిండెంట్ పగిడాల జలందర్‌రెడ్డి, డైరెక్టర్ పురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు

భువనగిరి : చంద్రయాన్–3 విజయవంతం కావడంపై బుధవారం పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ ధశరథ, కౌన్సిలర్ రత్నపురం బలరాం, నాయకులు శ్రీశైలం, సంతోష్, జనగాం నర్సింహా చారి, లక్ష్మన్, కృష్ణాచారి, శరత్, కిరణ్, మహామూద్ పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

భువనగిరిటౌన్ : చంద్రయాన్– 3 విజయవంతం కావాలని కోరుతూ బుధవారం జమాలుల్‌బహార్‌దర్గాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్, జహంగీర్, ప్రదీప్, అఖిల్, కళ్యాణ్, మధు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: చంద్రుడిపై చంద్రయాన్–3 ల్యాండింగ్ ప్రత్యేక ప్రసారాన్ని పట్టణంలోని శ్రీగౌతమి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన టీవీలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాంటెండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ , ఉపాధ్యాయులు ఉన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో బుధవారం చంద్రయాన్– 3 విజయవంతంపై సంబరాలు జరుపుకున్నారు. మిషన్ చంద్రయాన్ –3 నమూనాను పాఠశాలలో ప్రదర్శించారు. అనంతరం శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల గురుకులం , కేబీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టర్లలో చంద్రయాన్–3 ల్యాండింగ్‌ను వీక్షించారు. చంద్రయాన్–3 విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ పట్టణ కేంద్రంలోని మల్లికార్జున హైస్కూల్‌లో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మారేపల్లి మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజాపేట : చంద్రయాన్–3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారాన్ని బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వీక్షంచారు.

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల గ్రామంలో కేజీబీవీ విద్యార్థులు బుధవారం చంద్రయాన్–3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. ఈ సందర్భంగా గా ఇస్రోశాస్త్రవేత్తలు చేపట్టిన చంద్రయాన్ ప్రయోగంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

గుండాల : చంద్రయాన్–3 ల్యాండింగ్‌ను మండలంలోని కస్తూరి బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు బుధవా రం పాఠశాలలో ఏర్పాటు చేసిన టీవీలలో వీక్షించారు.

మోత్కూరు : మోత్కూరులోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలికలు, సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో విద్యార్థులు చంద్రయాన్–3 ల్యాండింగ్‌ను వీక్షించారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

చంద్రయాన్ –3 విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ భారత దేశ ప్రతిష్ఠను ప్రపంచంలో చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు రెడ్ క్రాస్ శాఖ అధ్యక్షుడు సత్యనాథ్, మెట్టు మంగేష్, ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, బుస్సా రవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, బి.మత్స్యగిరి పాల్గొన్నారు.



భువనగిరి : విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



రాజాపేట : చంద్రయాన్–3 ల్యాండింగ్‌ను వీక్షిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు



మోత్కూరు : కస్తూరిబా పాఠశాలలో స్మార్ట్ ఫోన్‌లో చంద్రయాన్‌ను వీక్షిస్తున్న విద్యార్థులు



గుండాల : చంద్రయాన్ 3 ల్యాండింగ్‌ను వీక్షిస్తున్న విద్యార్థినులు

గర్వంగా ఉంది



చంద్రయాన్–3 విజయవంతమవ్వడం ఎంతో గర్వంగా ఉంది. ఎంతో శ్రమతో విజయవంతం చేసేందుకు కృషి చేసిన శాస్త్రవేత్తలకు వందనాలు. భవిష్యత్‌లో తాము సైతం ఇలాంటి ప్రయోగాలు చేసేందుకు ఎదగాలన్న పట్టుదల ఏర్పడింది.

– సిరిస్పందన, 10వ తరగతి, కేజీబీవీ, చౌటుప్పల్

సంతోషంగా ఉంది



చంద్రుడిపై చంద్రయాన్–3 విజయవంతంగా ల్యాండ్ అవ్వడం సంతోషంగా ఉంది. ప్రపంచ చరిత్రలో ఇస్రో సరి కొత్త రికార్డు సృష్టించింది. దేశ ప్రజలు గర్వపడేలా చంద్రయాన్ –3ని విజయవంతం చే సిన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాం.

– మౌనిక, 10వ తరగతి, భువనగిరి

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం

బొమ్మలరామారం : కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని పిల్లిగుండ్ల తండాలో బుధవారం రాత్రి నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పిల్లిగుండ్ల తండా నుండి చౌదర్‌పల్లికి, పల్లె పహాడ్‌కు రోడ్డు సరిగా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మరో సారి ప్రజలను మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ కుట్ర పన్నుతున్నారు. అనంతరం గిరిజనులతో కలిసి సహపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ధనావత్ సునీత, నాయకులు మోకు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీలు హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్, ఈదమ్మ , తిర్మణి కవితా వెంకటేష్‌గౌడ్, ఆగం రెడ్డి, యావపూర్ రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, నందు గౌడ్, మోహన్ నాయక్, నర్సింహనాయక్, బల్‌రామ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పల్లె నిద్రలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

సభను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : యాదవ యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యంయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్‌లు అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మల్లేష్, నల్ల పర్వతాలు, గణేష్, సైదులు, రాంమోహన్, శేషు ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 26న ప్రతి గ్రామ పంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ బండారు యాదగిరి, తహసిల్దార్ అడెపు అండాలు, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని వినతి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న జౌట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్, జహాంగీర్, చిట్యాల కుమార్, నరేందర్ , రాజేష్, సుధాకర్,కృష్ణ, రాజేష్, మధుబాబు, ఉమేష్, కాలియా నాగరాజు, నిసంగి కళ్యాణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు



పూజలు నిర్వహిస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో దశ మహా విద్యా దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి దేవతా మూర్తులకు విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శివాని, జ్యోతిర్మయి, భక్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ పతనం ఖాయం

భువనగిరిటౌన్ : బీఆర్ఎస్ ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించకుండా అన్యాయం చేసిన కేసీఆర్‌కు పతనం తప్పదని ముదిరాజ్ మహాసభ సిల్లా అధ్యక్షుడు శ్రీ పిట్టల అశోక్ ముదిరాజ్ అన్నారు. బుధవారం స్థానిక రహదారి బంగ్లాలలో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధు విజయ్ ముదిరాజ్, బీసుకుంట్ల సత్యనారాయణ, కూర వెంకటేష్, కమ్మ వెంకటేష్, బాలరాజు, రాస వెంకట్ ముదిరాజ్, ఆకుల రమేష్, గీస కొండల్, పసులాది రాంచందర్ బోయిన బాలయ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు తాళ్ళపల్లి నాగరాజు, అవుల మమతసాయి, గౌళికార్ అరుణరాజేష్, బూడిద సురేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, నాయకులు గడ్డం చంద్రం, కోల లింగం, కీసరి బాలరాజు, యాకూబ్, శివరాత్రి మహేష్, కోనాపురం రాజు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మున్సిపాలిటీకి టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద రూ.15 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు కుండె సంపత్, పత్తి వెంకటేష్, మోర్తాల రమాణారెడ్డి, జెల్లి నర్సింహులు, దయ్యాల సంపత్, బాలస్వామి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా

కళాకారుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

గుండాల : గ్రామీణ కళాకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా నాట్య మండలి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కళాకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వం వృద్ధ కళాకారులకు అందిస్తున్న రూ.1500 పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు కల్పించాలని, దేవాలయాల్లో కళల ప్రదర్శనకు అవకాశం కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి పేద కళాకారుడికి డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న గుర్తింపుకార్డులను మంజూరు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ జలకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.హరిశ్చంద్ర, మోహన్‌రెడ్డి, వెంకటయ్య, స్వామి, శంకరయ్య, నర్సయ్య, బాలయ్య, గౌరయ్య, యాదగిరి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కర్ణాటక రాష్ట్రంలోని చించోలి ఎమ్మెల్యే డాక్టర్ అవినాష్ జాదవ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ బలాలు, బలహీనతలు, గెలుపునకు అనుసరించాల్సిన వ్యూహాలు, స్థానికంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో పోచంపల్లి పట్టణంలో గూడూరు ఫౌండేషన్ ద్వారా చేనేత కార్మికులకు ఉచితంగా ఆసుయంత్రాలను అందజేయడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజే అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, కర్నాటి ధనుంజయ్య, ఎన్నం శివకుమార్, సుర్కంటి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, అధికార ప్రతినిధి కొంతం శంకర్, లక్ష్మీనారాయణ, డబ్బీకార్ సాహేష్, తండ రమేశ్, ఏలే శ్రీనివాస్, వెంకటేశ్, సీత లక్ష్మణ్, శంకర్, రవి, భారత బాలరాజు, జ్ఞానేశ్వర్, రచ్చ శేఖర్, లింగస్వామి, రాంచంద్రం, సిద్ధు, ప్రభాకర్, సురేందర్, అంబదాస్, రవి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న అవినాష్ జాదవ్

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని కర్ణాటక రాష్ట్ర గడాక్ ఎమ్మెల్యే చంద్రులమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఎస్ గార్డెన్‌లో నిర్వహించిన బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ స్థాయి అధ్యక్షుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పార్టీల నుంచి 150 మంది బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనువాస్, రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, వట్టిపెల్లి శ్రీనువాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, శ్రీనువాస్, మరాఠి బీరప్ప, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమారస్వామి, ఉప్పలయ్య, పరకాల రాంబాబు, చైతన్య, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న గడక్ ఎమ్మెల్యే చంద్రులామణి

సంక్షిప్త సమాచారం

డిగ్రీ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

మోత్కూరు : మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో మోత్కూరులోని శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ బి.విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చాగోని సత్యం గౌడ్, చైర్మన్ పి.సూరిబాబుశర్మ ర్యాంకు సాధించిన అభినందించారు. డిగ్రీ ఫలితాలలో సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆది నర్సింహ, డైరెక్టర్ పి.రాజు, ఎ.విక్రమ్ అభినందించారు.

బీఎల్ఓలు అందుబాటులో ఉండాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 26, 27లో గ్రామాల్లో నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరంలో బీఎల్ఓలు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ అడెపు అండాలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన బీఎల్ఓల సమావేశంలో మాట్లాడారు. సమావేవంలో సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమణ

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో డైమండ్ హెచరీస్‌లో విధుల నుంచి తొలగించిన మహిళా కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో కంపెనీ ఎదుట అసోసియేషన్ కార్మికులు చేపట్టిన ధర్నాను బుధవారం విరమించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు సబ్ రిజిస్ట్రార్‌గా గౌస్ బాబా

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్‌గా ఎండీ.గౌస్ బాబాను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంగారెడ్డిలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీగౌస్ బాబా ఇక్కడకు బదిలీపై రానున్నారు. త్వరలో ఆయన బాధ్యతలను చేపట్టనున్నట్లు సమాచారం

గౌడ్ సంఘం అధ్యక్షుడిగా రంగస్వామి

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామంలో బుధవారం జరిగిన గౌడ సంఘం సమావేశంలో ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగస్వామి, ప్రధాన కార్యదర్శిగా రంగా చిన్న రాములు, ఉపాధ్యక్షులుగా రంగా భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి, తిర్మాలపూర్, గంధమల్ల, కొండాపూర్, వెంకటాపూర్, దత్తాయపల్లి గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, సర్పంచ్‌లు శాగర్ల వాణిపరమేశ్, సత్యనారాయణ, ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, రాంమోహన్‌శర్మ, ఎంపీటీసీ పలుగుల నవీన్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యేల పర్యటన

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంతో పాటు దంతూర్‌లో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

భూదాన్‌పోచంపల్లి : కుష్టు వ్యాధిపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు సతీష్, బస్వరాజ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో కుష్టు వ్యాధిపై ఇంటింటా సర్వే నిర్వహించారు. శరీరంపై ఎమైనా మచ్చలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి ప్రారంభించిన సర్వే ఈ నెలాఖరు వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. శరీరంపైన స్పర్శ లేకుండా ఎర్రటి, గోధుమ రంగు, తెల్లటి మచ్చలు ఏర్పడిన అవి కుష్టువ్యాధి లక్షణాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బేగ్, ఏఎన్ఎం లత, మమత తదితరులు ఉన్నారు.



చేతులను పరిశీలిస్తున్న డిప్యూటీ పారా మెడికల్ అధికారులు సతీష్, బస్వరాజ్

ప్రజల ఆదరణ బీఆర్ఎస్‌కే

భూదాన్‌పోచంపల్లి : ప్రజల ఆదరణ బీఆర్ఎస్‌కే ఉందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మోటె మహేశ్, మోటె బాలకృష్ణ, మోటె నర్సింహ, అంజనేయులు, పాండుఅ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్, ఉపసర్పంచ్ పర్వతం పరమేశ్, మానుపాటి సంపత్ పాల్గొన్నారు.

ఆలేరు కాంగ్రెస్ టికెట్ కోసం అయోధ్య రెడ్డి దరఖాస్తు



దరఖాస్తును చూపుతున్న అయోధ్య రెడ్డి

తుర్కపల్లి: ఆలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి, మీడియా కోఆర్డినేటర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి బుధవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం టికెట్ తనకే కేటాయిస్తుందన్నారు. ఆయన వెంట పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



పరామర్శిస్తున్న పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్

భువనగిరి : మండలంలోని నందనం గ్రామానికి చెందిన నానంచర్ల బాలయ్య బుధవారం మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు చుక్క స్వామి, లక్ష్మయ్య, గుండాల సత్యనారాయణ పాల్గొన్నారు.

భువనగిరి : వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన కర్రె స్వామి ఇటీవల మృతి చెందాడు. బుధవారం మృతిని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు రూ. 10 వేలు, అదే విధంగా శిరీష కుటుంబానికి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీకాంత్, మిట్టకంటి కృష్ణారెడ్డి, రాగీరు బాలకృష్ణ, వెంకటేశం, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మండల పరిధిలోని దేవలమ్మనాగారం గ్రామానికి చెందిన కొలను సత్యనారాయణను బుధవారం బీజేపీ జిల్లా నాయకుడు అర్ధ వెంకట్‌రెడ్డి పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయంతో పాటు క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ పాల్గొన్నారు.

అర్ధంతరంగా ముగిసిన సర్వసభ్య సమావేశం

సంస్థాన్ నారాయణపురం : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అర్ధంతరంగా ముగిసింది. రాజకీయ పరిణామాల కారణంగా ఎంపీటీసీలు సమావేశం మధ్యలో వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. సంస్థాన్‌నారాయణపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం 12:30 గంటలకు ఎంపీపీ గుత్త ఉమాదేవి అధ్యక్షతన ప్రారంభమైంది. 13 మంది సభ్యులకు ఏడుగురు హాజరయ్యారు. సభ ప్రారంభంతో వ్యవసాయ అధికారి నాగరాజు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఆ తర్వాత గుజ్జ ఎంపీటీసీ దోడ వినోద్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సర్వేల్ ఎంపీటీసీ ఈసం యాదయ్య జోక్యం చేసుకొని సమావేశం ప్రారంభంలో కాకుండా మధ్యలో సంతాపం తెలపడం సభ్యులను అగౌరవపరచడమేనంటూ సమావేశం నుంచి బహిష్కరించారు. మిగతా సభ్యులు కూడా ఆయనను అనుకరించారు. సభ్యులు ఎంపీడీఓకు ఫోన్ చేసి ఆహ్వానించినా తిరిగి రాకపోవడంతో కాసేపు చూసి సమావేశాన్ని ముగించారు. రాజకీయ కారణాలతోనే సభ్యులు సమావేశం మధ్యలో వెళ్లిపోయారని ఎంపీపీ ఆరోపించారు.

ఫీజు బకాయిలు చెల్లించాలి

భువనగిరి : పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పలగొర్ల మోదీ రాందేవ్ అన్నారు. బుధవారం ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మెయిన్ రోడ్డుపై విద్యార్థులతో కలిసి రాస్తా రోకో నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో గుండబోయిన శంకర్, మద్రి మధు, రాజ్ కుమార్, సాగర్,అనూష,లతా, మాదవి పాల్గొన్నారు.

దళిత, గిరిజన డిక్లరేషన్ సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించనున్న దళిత, గిరిజన డిక్లరేషన్ సభను జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన జిల్లా అధ్యక్షుడు ముడావత్ రాంజీ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజేశ్ నాయక్, ధీరావత్ పట్టు నాయక్, ధీరావత్ నరసింహ నాయక్, రాజేందర్ నాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.